# పాఠము 10: నిజమైన క్రైస్తవ పరిచర్య

## అ. యేసు అనుచరులు శ్రమలను అనుభవించుదురు

1. యేసుక్రీస్తు సేవకునిగా తాను అనుభవించిన శ్రమలను పౌలు ఏ విధంగా వర్ణిస్తున్నాడు? 2 కొరింథీయులకు 4:7-18 (2 కొరింథీయులకు 11:24-27 కూడా చూడండి)
2. ఫిలిప్పీయులకు 3:7-11 —— పౌలు శ్రమపడాలని కోరుకున్నాడా, లేక యేసు అనుచరునిగా శ్రమపడుటకు కేవలం సిద్ధపడ్డాడా?
3. యేసు అనుచరులముగా మనము శ్రమలను అనుభవించినప్పుడు ఎలా స్పందించాలి? 1 పేతురు 4:14-17, లూకా 6:22-23 మొదలైనవి.
4. యేసు అనుచరునిగా ఇతరులకు సేవచేస్తున్నప్పుడు మీరు శ్రమను అనుభవించిన ఒక సందర్భాన్ని పంచుకోండి.
5. ఆయన అనుచరులముగా మనము శ్రమపడుతున్నప్పుడు మన దృష్టిని యేసుపై నిలిపి ఉంచడం ఎందుకు ముఖ్యము? హెబ్రీయులకు 12:1-3

## ఆ. యేసు అనుచరులకు నిరీక్షణ కలదు; వారు నిరీక్షణను పంచుదురు

1. 2 కొరింథీయులకు 5:1-8 —— యేసు అనుచరులముగా మన నిరీక్షణ ఏమిటి? (యోహాను 3:16; 14:1-3; తీతుకు 2:11-13 కూడా చూడండి)
2. శరీరమునకు దూరముగా ఉండి ప్రభువుతో నివసించుట అంటే ఏమిటి?
3. క్రీస్తు రాయబారులుగా యేసు అనుచరులు ఇతరులతో నిరీక్షణ సందేశాన్ని పంచుకొనుటకు వారిని ప్రేరేపించేది ఏమిటి? 2 కొరింథీయులకు 5:14-21
4. యేసు అనుచరునిగా నిరీక్షణ సందేశాన్ని పంచుకొనుటకు మీకు అవకాశం కలిగిన ఒక సందర్భాన్ని పంచుకోండి.

## ఇ. యేసు అనుచరులు పరిశుద్ధతకు పిలువబడిరి

1. అవిశ్వాసులతో సమానము కాని కాడిలో జతచేయబడుట అంటే ఏమిటి? 2 కొరింథీయులకు 6:14
2. 2 కొరింథీయులకు 6:16-18లో పౌలు ఏ ముఖ్యమైన సత్యాన్ని తెలియజేస్తున్నాడు?
3. యేసు అనుచరులకు పరిశుద్ధతకు పిలుపు క్రొత్త నిబంధనలో మరెక్కడ కనిపిస్తుంది? 1 పేతురు 1:13-16, 1 యోహాను 3:1-3 మొదలైనవి.
4. మన పరిశుద్ధమైన జీవితం వలన మనము రక్షింపబడము; అయితే దేవునిచేత విమోచింపబడిన పిల్లలముగా మనము పరిశుద్ధతకు పిలువబడుతున్నామని ఎల్లప్పుడూ జ్ఞాపకముంచుకొనుట ఎందుకు ముఖ్యము? ఎఫెసీయులకు 2:8-10, ఎఫెసీయులకు 4:1-3 మొదలైనవి.

## ఈ. యేసు అనుచరులు ప్రభువులో ఆనందించుదురు

1. 2 కొరింథీయులకు 7:4-7 —— కొరింథులోని క్రైస్తవుల విషయమై తీతు నుండి వార్తను పొందినప్పుడు ప్రభువులో ఆనందించుటకు పౌలుకు ఏ కారణాలు ఉండెను?
2. ఫిలిప్పీలోని క్రైస్తవులకు వ్రాసిన తన పత్రికలో, విశ్వాసులు ఎల్లప్పుడూ ప్రభువులో ఆనందించవలెనని పౌలు ప్రోత్సహిస్తున్నాడు. (ఫిలిప్పీయులకు 4:4) అది ఎలా సాధ్యము?
3. కష్టమైన పరిస్థితిలో కూడా పౌలు ప్రభువులో ఆనందించిన ఒక సందర్భాన్ని పంచుకోండి. (అపొస్తలుల కార్యములు 16:25)
4. ప్రభువులో ఆనందించుటకు మీకు స్వాతంత్ర్యము కలిగిన ఒక సందర్భాన్ని పంచుకోండి.